క్లుప్తంగా

అంబేడ్కర్ నూతన కమిటీ నియామకం



నూతన కమిటీని సన్మానిస్తున్న దృశ్యం

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధిలోని కొంతన్‌పల్లి గ్రామ అంబేడ్కర్ సంఘం నూతన కమిటీ నియామకం ఆదివారం చేపట్టారు. అధ్యక్షుడిగా దేవలింగం, ఉపాధ్యక్షులుగా శ్రీకాంత్, కుమార్, ప్రధాన కార్యదర్శిగా పంబల్ల శ్రీకాంత్, కోశాధికారిగా లక్ష్మణ్, ప్రచార కార్యదర్శిగా చిన్న నాగరాజు, అర్గనైజర్‌గా చిన్న వెంకటేశం, సలహాదారులుగా వెంకటేశం, స్వామి, అనీల్, మహేందర్ ఏకగ్రీవంగా నియమితులయ్యారు. నూతన కమిటీని సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రామిరెడ్డి, దంతన్‌పల్లి ఉప సర్పంచ్ నాగేశ్వర్‌రావు సన్మానించారు.

నిత్య అన్నదాన కమిటీ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా వీరబ్రహ్మం



చేగుంట(తూప్రాన్): నాచారం లక్ష్మీనర్సిహ స్వామి ఆలయం వద్ద ఉన్న విశ్వబ్రహ్మణ నిత్య అన్నదాన సత్రం ఆర్గనైజింగ్ కార్యదర్శిగా చేగుంటకు చెందిన వీరబ్రహ్మంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రావు, ప్రధాన కార్యదర్శి బాలాచారి సమక్షంలో జరిగిన ఎన్నికల్లో తనను నాచారం నిత్యఅన్నదాన సత్ర ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నియమించినట్లు తెలిపారు. విశ్వబ్రాహ్మణ సోదరలకు దేవాలయం వద్ద అన్నదాన సేవలు అందించే అవకాశం కల్పించిన రాష్ట్ర నాయకులకు వీరబ్రహ్మం కృతజ్ఞతలు తెలిపారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం



పనులు ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

టేక్మాల్(మెదక్): మండలంలోని సాలోజిపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఆదివారం ఉపాధి హామీ నిధులలైనా రూ.10లతో సీసీరోడ్డు పనులను ప్రారంభించారు. సర్పంచ్ హర్ష బేగం ఆధ్వర్యంలో సీసీ పనులను ఎంపీపీ చింత స్వప్న ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధికి అందరు సహకరించాలని, అభివృద్ధి పనులకు నిధులు మంజూరి చేసిన అందోల్ ఎమ్మెల్యే క్రాంతికిరణ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇందులో ఉప సర్పంచ్ దుర్గేష్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు భక్తుల వీరప్ప, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అవినాష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఈర్షద్, ఉపాధ్యక్షుడు మాణిక్యం, పార్టీ సీనియర్ నాయకులు కమ్మరి సిద్ధయ్య, నాయికోటి భాస్కర్, చింత రవి, వేముల కిష్టయ్య, షాజహాన్, గ్రామ వార్డు మెంబర్లు సుధాకర్, రమేశ్, పవన్ గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి



మాట్లాడుతున్న జిల్లా నాయకుడు సురేశ్

నర్సాపూర్: పట్టణంలో బీజేపీ బలోపేతానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పార్టీ జిల్లా ప్రధాన కార్య దర్శి సురేష్ అన్నారు. ఆదివారం ఆయన పట్టణంలోని పలు బూత్ స్థాయి ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బూత్ స్థాయి బాధ్యులు, పార్టీ కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగాలని చెప్పా రు. పార్టీ బలోపేతానికి అందరూ పని చేయా లని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించి వారిలో చైతన్యం తేవాలని ఆయన కోరారు. సమావేశంలో పార్టీ నాయకులు గుండం శంకర్, బాల్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

శేరిపల్లి అంబేడ్కర్ యూత్ అధ్యక్షుడిగా భాను ప్రసాద్



చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని శేరిపల్లి గ్రామంలో అంబేడ్కర్ యూత్ అధ్యక్షుడిగా భాను ప్రసాద్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం గ్రామంలో యూత్ ఎన్నికలను ఏకగ్రీవంగా నిర్వహించగా.. ఉపాధ్యక్షుడిగా తుడుం బాబు, కార్యదర్శిగా మురళి, సాయిబాబా, సలహాదారులుగా వెంకటేశ్, మహేందర్, ఆర్. వెంకటేశంతో పాటు ఐదు మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.



దెబ్బతిన్న ఉసిరికపల్లి-పోతులబోగూడ రోడ్డు

ఇవేం రోడ్లు..?

మంత్రి ఆదేశించినా ప్రారంభం కాని పనులు

శివ్వంపేట(నర్సాపూర్): పాడైపోయిన రోడ్డుకు మరమ్మతులు చేపట్టాల్సిందిగా రాష్ట్ర మంత్రి హరీశ్ రావు ఆదేశించినా.. నేటికి పనులు ప్రారంభం కాలేదు. మండల పరిధిలోని ఉసిరికపల్లి చౌరస్తా నుంచి పోతులబోగూడ వరకు, గోమారం నుంచి అనంతరం చౌరస్తా వరకు పాడైపోయిన బీటీ రోడ్డుతో నిత్యం ఆయా గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు గుంతల మయంగా మారడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. బీటీరోడ్డు పూర్తిగా గుంతలుగా ఉండడం వల్ల ఆర్టీసీ బస్సులు సైతం రద్దయ్యాయి. సంవత్సరాలు గడుస్తున్నా.. రోడ్డు మరమ్మతులు చేపట్టాకపోవడంతో పలుమార్లు పలు గ్రామాల ప్రజలు ఆందోళనలు చేసిన సంఘటనలు ఉన్నాయి. గ్రామాల పర్యటనకు వచ్చిన ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి దెబ్బతిన్న రోడ్డు దుస్థితిని గ్రామస్తులు వివరించారు. ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు సైతం నిధులు మంజూరు చేసి పనులు చేపట్టాల్సిందిగా విన్నవించారు.

ప్రజలు, ప్రజా ప్రతినిధుల ఒత్తిడితో ఉసికపల్లి నుంచి పోతులబోగూడ వరకు రీ బీటీ చేసేందుకు రూ.కోటి 90 లక్షలు, గోమారం నుంచి అనంతరం చౌరస్తా వరకు రూ.కోటి 30 లక్షలు మంజూరు అయ్యాయి. నిధులు మంజూరై సంవత్సరం గడుస్తున్నా టెండర్ కాకపోవడంతో నేటికి పనులు ప్రారంభం కాలేదు.



గోమారం- నవాబుపేట రోడ్డు దుస్థితి

అమలు కాని పనులు

గత నెల 31న మండలంలో నిర్వహించిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి రాష్ట్ర ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాడైపోయిన రోడ్డుతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, మంజూరైన నిధులు విషయం మంత్రి దృష్టికి బీఆర్ఎస్ శ్రేణులు తీసుకెళ్లారు. స్పందించిన మంత్రి 5 రోజుల్లో రోడ్డు మరమ్మతులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినా.. నేటికి పనులు ప్రారంభం కాలేదు.

ప్రజలు అధైర్యపడొద్దు

ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

పాపన్నపేట(మెదక్): ప్రజలు అధైర్యపడొద్దని ప్రభుత్వం అండగా ఉంటుందని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని అమ్రియ తండా, సోమ్లాతండాలో ఎమ్మెల్యే పర్యటించారు. ఇటీవల గాలివానకు రేకుల ఇళ్లు ధ్వంసమైన బాధిత కుటుంబాలను కలిసి పరామర్శించారు. ఇందులో 7 కుటుంబాలకు ప్రభుత్వం తరఫున రూ .5 వేల చొప్పున నగదును నష్టపరిహారం అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ మహేందర్ కుమార్, ఏడుపాయల దేవాలయ చైర్మన్ బాలాగౌడ్, చీకోడ్ పీఏసీఎస్ చైర్మన్ దత్తరాజుగుప్తా, బీఆర్ఎస్ నాయకులు పూల్ సింగ్, కిష్టయ్య, కిషన్‌రెడ్డి, బాల్‌రాజు, తదితరులున్నారు.



చెక్కులను అందిస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

టేక్మాల్‌లో మదనానంద స్వామి జయంతి

టేక్మాల్(మెదక్): మండల కేంద్రం టేక్మాల్‌లో వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో మదనానంద సరస్వతీ జయంతి ఉత్సవాలను ఆదివారం ఘ నంగా నిర్వహించారు. ఇందులో భాగంగా అభిషేకం, ప్రత్యేక పూజలు, హారతి, వేంకటేశ్వరస్వామికి అభిషేకం, కల్యాణోత్సవం వంటి కార్యక్రమాలను జరిపించారు. వచ్చిన భక్తులు రంగంపేట పీఠాధిపతి మాధవానంద స్వామి పాదపూజ చేశారు. ప్రశాంత్ శర్మ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. ఇందులో అర్చకులు సుదీర్, శ్రీధర్, శ్రీని వాస్, పండిత్‌రావు, కార్యనిర్వాహకులు మోహన్, శంకర్‌రావు, రాజయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



హారతి ఇస్తున్న మాధవానంద స్వామి

ఆలయాల్లో ప్రత్యేక పూజలు



చిలప్‌చెడ్(నర్సాపూర్): అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు

చిలప్‌చెడ్(నర్సాపూర్): చాముండేశ్వరీ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించామని ఆలయ అర్చకుడు ప్రభాకర్‌శర్మ తెలిపారు. ఆదివారం మండలంలోని చిట్కుల్ శివారులోని మంజీరా తీరాన వెలసిన శ్రీ చాముండేశ్వరీ అమ్మవారికి ప్రీతికరమైన కుంకుమార్చనతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. ఆదివారం సెలవు రోజు కావడంతో భక్తుల రద్దీ పెరిగింది. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. అర్చకులు భక్తులకు తీర్థ, ప్రసాదాలు వితరణ చేశారు.

తునికి నల్లపోచమ్మదేవి ఆలయంలో..

కౌడిపల్లి(నర్సాపూర్): తునికి నల్లపోచమ్మదేవి ఆలయం డప్పు చప్పుళ్లు, శివసత్తుల పూనకాలతో హోరెత్తింది. ఆదివారం వివిధ జిల్లాల నుంచి ఆలయానికి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం ఆలయ ఈఓ మోహన్‌రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో అర్చకులు శివప్ప, రాజేష్ అమ్మవారికి పంచామృతాభిషేకం నిర్వహించి, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి, ఒడిబియ్యం పోసి మొక్కులు తీర్చుకున్నారు. పలువురు భక్తులు అమ్మవారికి తలనీలాలు ఇచ్చి, వాహనాలకు పూజలు చేయించుకున్నారు. భక్తులకు మంచినీరు, వసతితోపాటు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ జూనియర్ అసిస్టెంట్ వెంకట్‌రెడ్డి, ఆలయ ధర్మకర్తలు ఇతర సిబ్బంది పర్యవేక్షించారు.

రెవెన్యూ డివిజన్ సాధనే లక్ష్యం



దీక్ష చేస్తున్న అఖిల పక్షం నాయకులు

రామాయంపేట(మెదక్): రెవెన్యూ డివిజన్ సాధనే లక్ష్యంగా పట్టణంలో అఖిల పక్షం ఆధ్వర్యంలో కొనసాగుతున్న దీక్ష లు ఆదివారం నాటికి 21వ రోజుకు చేరుకుంది. డివిజన్ కల సాకారమయ్యే వరకు తాము దీక్షలు విరమించమని వారు స్పష్టం చేశారు. ఈ దీక్షలకు పట్టణంలోని కుల సంఘాలతో పాటు యువజన సంఘాల ప్రతినిధులు, ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు తమ మద్దతు ప్రకటించారు.

కూచారంలో స్వచ్ఛభారత్

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని కూచారం గ్రామంలో నేచర్ ఐకాన్ యూత్ సభ్యులు ఆదివారం గ్రామంలో స్వచ్ఛభారత్ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం వద్ద 261వ వారంలో భాగంగా స్వచ్ఛభారత్ చేపట్టి, పిచ్చి మొక్కలు, గడ్డిని తొలగించారు. చెత్త, చెదారాన్ని సేకరించి డంప్‌యార్డ్‌కు తరలించారు. అనంతరం మొక్కలకు నీటిని సరఫరా చేశారు. ఈ కార్యక్రమంలో యువతతో పాటు చిన్నారులు పాల్గొన్నారు.



పిచ్చిమొక్కలను తొలగిస్తున్న చిన్నారులు, యువత

క్రికెట్ ప్రీమియర్ లీగ్ పోటీలు ప్రారంభం

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని ఎనగండ్ల గ్రామంలో గ్రామ సర్పంచ్ దమ్మన్న గారి వీరారెడ్డి, డీవీఆర్ ఫౌండేషన్, ఎంపీపీ మంజుల సౌజన్యంతో ఏర్పాటు చేసిన సీజన్-4 ఎనగండ్ల క్రికెట్ ప్రీమియర్ లీగ్ పోటీలను ఆదివారం సర్పంచ్ ప్రారంభించారు. 8 జట్లు పాల్గొంటున్న ఈ క్రికెట్ పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులకు సర్పంచ్ వీరారెడ్డి, కాశీనాథ్ జెర్సీలను అందజేశారు. కార్యక్రమంలో బాబయ్య, క్రీడాకారులు పాల్గొన్నారు.



క్రీడాకారులకు జెర్సీలను అందిస్తున్న సర్పంచ్ వీరారెడ్డి

దళితరత్న అవార్డుల అందజేత



శివ్వంపేట(నర్సాపూర్): అవార్డు అందుకుంటున్న ఎల్లయ్య



మనోహరాబాద్(తూప్రాన్): అవార్డును అందిస్తున్న మంత్రి మల్లారెడ్డి

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని చిన్నగొట్టిముక్ల గ్రామానికి చెందిన ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రెటరీ గుమ్మడి ఎల్లయ్య ఆదివారం దళితరత్న అవార్డు అందుకున్నారు. హైదరాబాదులో నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నట్లు ఎల్లయ్య తెలిపారు.

మనోహరాబాద్(తూప్రాన్): రాష్ట్ర అంబేడ్కర్ సంఘం గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కనిగిరి వెంకటేష్ మంత్రి మల్లారెడ్డి చేతుల మీదుగా దళితరత్న అవార్డును అందుకున్నారు. మండలంలోని కాళ్లకల్ గ్రామానికి చెందిన కనిగిరి వెంకటేష్‌కు దళితరత్న రావడంతో గ్రామస్తులు ఆయనను సన్మానించారు. రాష్ట్ర అంబేడ్కర్ సంఘం బాధ్యులు నరేంద్ర ఆధ్వర్యంలో కార్మిక శాఖ మంత్రి చేతుల మీదుగా హైదరాబాద్‌లో అందజేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్‌కుమార్ పాల్గొన్నట్లు చెప్పారు.

ఆహ్వానం

మెదక్ రూరల్: ఉత్తర వాహినిగా పారుతున్న మంజీరా గరుడ గంగా పుష్కరాల ప్రారంభోత్సవానికి రావాలని రంగంపేట ఆశ్రమ పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామికి ఆశ్రమాల నిర్వాహకులు గుణాకర్ శర్మ, మహేశ్ శర్మ ఆదివారం ఆహ్వాన పత్రిక అందజేశారు.

ముత్యంరెడ్డి చొరవతోనే పెద్దశివునూర్‌కు రోడ్డు సౌకర్యం

చేగుంట(తూప్రాన్): దివంగత ఎమ్మెల్యే ముత్యంరెడ్డి చొరవతోనే పెద్దశివునూర్‌కు బ్రిడ్జిల నిర్మాణంతో పాటు రోడ్డు సౌకర్యం కలిగిందని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని పెద్దశివునూర్ గ్రామంలో ఆదివారం సాయంత్రం ఆత్మగౌరవ యాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని మహిళలతో మాట్లాడి గ్రామ సమస్యలు తెలుసుకున్నారు. అంజనేయులు, నాగరాజు, అప్పల శ్రీనివాస్ తలారి దుర్గయ్య, రవి, ఆగం, వడ్ల నవీన్, స్టాలిన్, ఫకీర్, మోహన్‌నాయక్, బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రామాలయ పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలి

పెద్దశంకరంపేట(మెదక్): రామాలయం పునర్నిర్మాణంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని తిరుమల తిరుపతి దేవస్థానం ఆగమశాస్త్ర సలహాదారు బ్రహ్మశ్రీ ఆచార్య విష్ణు భట్టాచార్యులు అన్నారు. ఆదివారం పెద్దశంకరంపేటలో పురాతన రామాలయం పునర్నిర్మాణం సందర్భంగా ఆలయాన్ని సందర్శించి, పలు సూచనలందించారు. అనంతరం గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులతో ఆయన మాట్లాడుతూ.. 16 స్తంభాలతో ఆలయ ముఖ ద్వార మండపం, తూర్పు వైపున రామాలయం, 9 అడుగుల మేర గర్భాలయం, దక్షిణ ముఖంలో ఆంజనేయస్వామి విగ్రహం, ఆలయం ఎదురుగా ధ్వజస్తంభం, ఆగ్నేయంలో రథ మండపం, యాగశాల నిర్మించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్, ఆలయ కమిటీ అధ్యక్షుడు కనకరాజు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మురళిపంతులు, సర్పంచ్ సత్యనారాయణ, కమిటీ సభ్యులు వేణుగోపాల్‌గౌడ్, కె.రవీందర్, సుభాష్ గౌడ్, గంగాధర్, సంతోష్, సిద్ధు, రాఘవులు, పున్నయ్య, జశ్వంత్, రామచంద్రాచారి, కృష్ణశర్మ, సంతోష్‌శర్మ, రామాచారి తదితరులు పాల్గొన్నారు.



సూచనలిస్తున్న విష్ణు భట్టాచార్యులు

మహిళలు చైతన్యవంతులు కావాలి

మెదక్ మున్సిపాలిటీ: మున్నూరు కాపు మహిళలు చైతన్య వంతులై సంఘటితంగా ముందుకు సాగితే తమ హక్కులను సాధించుకోవచ్చని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పిట్లం బేస్ సంఘ భవనంలో జిల్లా అధ్యక్షుడు బట్టి ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో మున్నూరు కాపు సంఘం పటిష్ట పర్చడంలో భాగంగా అనుబంధ సంఘాల నిర్మాణం చేపట్టామన్నారు. ఇందులో భాగంగా రాష్ట్ర మహిళా కన్వీనర్ బండి పద్మ, వర్కింగ్ ప్రెసిడెంట్ రజిత ఆధ్వర్యంలో అన్ని జిల్లాల్లో మహిళా కమిటీల ఏర్పాటు ప్రక్రియ చేపట్టామని తెలిపారు. అనంతరం మున్నూరు కాపు సంఘం జిల్లా మహిళా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షురాలిగా చందం సబితా, ప్రధాన కార్యదర్శిగా నగరం నాగరాణి, ఉపాధ్యక్షులుగా కానుగు రాధిక, బీర స్రవంతి, ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా మాధవి, మెదక్ టౌన్ అధ్యక్షురాలు జ్యోతి, ప్రధాన కార్యదర్శిగా రాజేశ్వరి, సహాయ కార్యదర్శిగా విజయలక్ష్మి, కోశాధికారిగా మానవిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

గరుడవాహనంపై సీతారాములు

గజ్వేల్‌రూరల్: పట్టణంలోని సీతారామ ఉమామహేశ్వర ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం పట్టణ పురవీధుల్లో సీతారామ చంద్రస్వామి గరుడవాహన సేవ నిర్వహించారు. అదేవిధంగా ఆలయంలో సదస్యం కార్యక్రమం వైభవంగా జరగగా శివాలయంలో వీరభద్రీయంను అద్భుతంగా జరిపించారు. ఈ సందర్భంగా భక్తులు అగ్నిగుండాలను దాటారు.

ఆర్థికసాయం అందజేత

శివ్వంపేట(నర్సాపూర్): ఆపదలో ఉన్న పేద, మధ్య తరగతి కుటుంబాలకు అండగా ఉంటానని జెడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా అన్నారు. మండల పరిధిలోని సికింద్లాపూర్ గ్రామానికి చెందిన లక్ష్మీనర్సింహగౌడ్ అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న జెడ్పీటీసీ బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ. 5 వేల నగదుతో పాటు నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుధాకర్‌రెడ్డి, ఉప సర్పంచ్ నర్సింలు తదితరులు ఉన్నారు.

నిజాంపేట(మెదక్): మండలంలోని తిప్పనగుల్ల గ్రామానికి చెందిన గొట్టిపర్తి బాలగౌడ్ గత మూడు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించాడు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి ఆదివారం మృతుని కుటుంబం సభ్యులను పరామర్శించారు. ఈ మేరకు మృతుని కుటుంబానికి రూ.10వేల ఆర్థికసాయాన్ని అందించారు. అదేవిధంగా వెంకటాపూర్.కె గ్రామానికి చెందిన కాసా గంగయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. దీంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 5వేలను అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లింగంగౌడ్, మధుసూదన్ రెడ్డి, పంజా మహేందర్, చింతల స్వామి, మోహన్‌రెడ్డి, నారాగౌడ్, ముత్యాల మధుసూదన్ రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, సిద్ధరాములు, మసూద్, మ్యాదరి రాజు పాల్గొన్నారు.



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న జెడ్పీటీసీ

బాధిత కుటుంబాలకు పరామర్శ



పీఏసీఎస్ చైర్మన్ హనుమంత్‌రెడ్డిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే హన్మంతరావు



నిజాంపేట(మెదక్): పరామర్శిస్తున్న ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి

మెదక్ రూరల్: మండలంలోని ర్యాలమడుగు గ్రామంలో గుండెపోటుతో మృతిచెందిన మాజీ సీడీసీ చైర్మెన్, మాజీ సర్పంచ్ సిద్దిరాంరెడ్డి కుటుంబాన్ని ఆదివారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు పరామర్శించారు.

నిజాంపేట(మెదక్): మండల కేంద్రం నిజాంపేటలోని ఆయా గ్రామాలకు చెందిన పలువురు అనారోగ్యంతో మరణించారు. దీంతో ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి ఆదివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎంపీపీ సిద్ధరాములు, సొసైటీ చైర్మన్లు బాజా చంద్రం, అందే కొండల్‌రెడ్డి, బాపురెడ్డి, చల్మెడ ఎంపీటీసీ బాల్‌రెడ్డి, బిజ్జా సంపత్, మావురం రాజు, స్వామి, రాములుగౌడ్, రంజిత్ గౌడ్, అబ్దుల్ అజీజ్, లక్ష్మణ్, రామచంద్రం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందు

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రం శివ్వంపేట, గూడూర్ గ్రామాల్లో ఆదివారం ముస్లింలకు సాయంత్రం జెడ్పీటీసీ మహేశ్‌గుప్తా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, నాయకులు వెంకటేష్, లక్ష్మీనర్సయ్య, కొండల్, అజీజ్, దేవేందర్‌గౌడ్, షేక్‌అలీ, హర్షనాయక్, రవినాయక్ తదితరులు ఉన్నారు.

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని ముప్పిరెడ్డిపల్లిలో ముస్లింలకు ఆత్మకమిటీ డైరెక్టర్ రాంరెడ్డి ఆదివారం ఇఫ్తార్ విందును ఇచ్చాడు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



శివ్వంపేట(నర్సాపూర్): ఇఫ్తార్ విందులో జెడ్పీటీసీ మహేశ్‌గుప్తా

నిర్మించారు.. మరిచారు



జీడిపల్లిలో వృథాగా ఉన్న మినీ ఫంక్షన్ హాల్

- మండలంలో వృథాగా మినీ ఫంక్షన్ హాల్
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు
- వినియోగంలోకి తేవాలని కోరుతున్న స్థానికులు

మనోహరాబాద్(తూప్రాన్): సామాన్యులకు అండగా ఉండాలనే సంకల్పంతో సామాన్యులు పెళ్లిలు, విందు కార్యక్రమాలను నిర్వహించుకునేందుకు అనువుగా ప్రభుత్వం లక్షలు వెచ్చించి పలు గ్రామాల్లో ఆర్భాటంగా మినీ ఫంక్షన్ హాల్ నిర్మాణాలు చేపట్టారు. కానీ వాటిని ప్రారంభించడం మర్చిపోయారు. ఏనుగు పోయి తోక మిగిలిన చందంలా చిన్న పనులు చేయలేక పనులు నిల్పివేయడంతో వాటిని ప్రారంభించడంలో ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని, అధికారులు అలసత్వం వహిస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక్కో ఫంక్షన్ హాల్ నిర్మాణం కోసం ×గడా× ప్రత్యేక నిధుల నుంచి రూ.20 లక్షల మంజూరైనా పనులు పూర్తి కాలేక పోవడం శోచనీయం.

- మండలంలోని కూచారం గ్రామంలో మినీ ఫంక్షన్ హాల్ పూర్తిస్థాయిలో నిర్మాణం జరిగినా.. ప్రారంభానికి నోచుకోవడం లేదు.
- జీడిపల్లిలో చిన్న చితక పనులకై మినీ ఫంక్షన్ హాల్ ప్రారంభం చేయడం లేదు.
- కోనాయపల్లి(పీటీ)లో మినీ ఫంక్షన్ హాల్ పూర్తయిన ఇప్పటి వరకు ప్రారంభం కాలేదు.
- ముప్పిరెడ్డిపల్లిలో నిధులు మంజూరైన స్థల ప్రభావంతో పనులు ఇప్పటికే ప్రారంభం కాలేదు.

ప్రభుత్వం నిధులు మంజూరైన పనులపై నిర్లక్ష్యం వహిస్తుండటంతో సామాన్యులకు ఎదురుచూపులు తప్పడం లేదు. కార్యక్రమాలను ఇంటి వద్ద నిర్వహించలేక వేల రూపాయలు ఖర్చులు పెట్టి ప్రైవేట్ ఫంక్షన్‌లో కార్యక్రమాలను నిర్వహించుకునే పరిస్థితి తప్పడం లేదని స్థానికులు వాపోతున్నారు. అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, మినీ ఫంక్షన్ హాల్‌ను ప్రారంభించేలా కృషి చేయాలని కోరుతున్నారు.

అందుబాటులోకి తేవాలి



ప్రభుత్వం ప్రజలకు అందుబాటులో ఉండేలా మినీ ఫంక్షన్ హాల్‌ను నిర్మించారు. కానీ ప్రారంభించడం లేదు. ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించి ప్రారంభించి వినియోగంలోకి తేవాలి.

– సాయికిరణ్, కూచారం యువకుడు

త్వరలోనే ప్రారంభిస్తాం



మంత్రి హరీశ్‌రావు, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, గడా ప్రత్యేక అధికారి ముత్యంరెడ్డి సహకారంతో గ్రామంలో పలు అభివృద్ధి పనులను పూర్తి చేశాం. కాగా ఈ మినీ ఫంక్షన్ హాల్‌ను ప్రారంభించడానికి అధికారుల నుంచి అనుమతులు రాగానే ప్రారంభిస్తాం.

– జక్కిడి నరేందర్‌రెడ్డి, కూచారం సర్పంచ్